W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

7-5-2025






## గంగారం రెవిన్యూలో భూముల కబ్జాకు బారీ స్కెచ్

- 7వందల ఎకరాల కబ్జా కు ప్లాన్
- రెవిన్యూ రికార్డులను కూడా మార్చిన వైనం
- రెవిన్యూ కార్యాలయంలో కీలక పాత్ర పోషించిన అధికారి
- నైట్ డ్యూటీ లో ఉన్న సెక్యూరిటీని మేనేజ్ చేసి మాన్యువల్




## గోదావరి నీటి కోసం తుమ్మల ప్రాణయాత్ర

- పెద్దవాగు ప్రాజెక్టుకు పునర్నిర్మాణ నిధుల పిలుపు
- సీతారామ ఎత్తిపోతల అభివృద్ధికి తుమ్మల కృషి
- ఎన్ఎస్‌పీ కాలువల దెబ్బలకు తక్షణ చర్యలు కోరిన మంత్రి
- వెంగళరాయ సాగర్‌కు మరమ్మత్తుల నిధులు అవసరం
- కృషి కల సాకార దిశగా సీతమ్మసాగర్ ప్రాజెక్టులు
- ఖమ్మం రైతుల కరువుకు చెక్ పెట్టే తుమ్మల వ్యూహం




## ఖమ్మం రహదారులకు మహర్దశ

- గడ్కరిని కలసిన తుమ్మల
- జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం చొరవ
- ఖమ్మం జిల్లాకు రహదారి బలోపేతం దిశగా ముందడుగు
- భద్రాచలానికి వేగవంతమైన ప్రయాణ మార్గం
- కేంద్ర సమన్వయంతో రహదారుల విస్తరణకు బాట

# ఉన్నది ఉన్నట్లు చెబితే తప్పేంటి..?

## అబద్ధాలు చెప్పి పరిపాలన చేసే నైజం మాది కాదు

- కాంగ్రెస్ పార్టీ పెద్ద వట వృక్షం.. తెరిచిన పుస్తకం ఇందిరమ్మ ప్రభుత్వం..
- ఖుల్లాఖుల్లాగా చెబుతాం..సుపరిపాలన అందిస్తాం..
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..
- మే 30లోపు సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలి: నాయని రాజేందర్
- కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశం..



ఖమ్మం, కూసుమంచి

రాష్ట్ర అర్థిక పరిస్థితిపై ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే తప్పేంటో నాకు అర్థం కావడం లేదని, గత ప్రభుత్వం లాగా అబద్ధాలు చెప్పి పరిపాలన చేసే దౌర్భాగ్య పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, గత పాలకులు పదేళ్లపాటు అబద్ధాలు చెప్పి పరిపాలన చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలపై అప్పుబారాన్ని మోపి తప్పించుకున్నారని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కూసుమంచిలోని ఎస్ఆర్ బ్రదర్స్ పంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద వట వృక్షం.. ఆ చెట్టు కింద ఎన్ని కోట్ల మందయిన సేద తీర్చుకోవచ్చు.. కాంగ్రెస్ పార్టీకి ఎత్తు పల్లాలు సహజమని గుర్తు చేశారు. తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని ప్రతి పక్షాలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు.



# వర్షాకాలం ముందస్తు చర్యలు

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరంలో రానున్న వర్షాకాలం నేపథ్యంలో నగర వాసులు ఎటువంటి అసౌకర్యాలు ఎదుర్కొనకుండా చర్యలు చేపట్టిన నగర పాలక సంస్థ, ఇందుకోసం చేపట్టిన స్టాంవాటర్ డ్రైనేజీ పూడికతీత పనులు, అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం సమీక్షించారు. ఈ పరిశీలనలో కమిషనర్‌తో పాటు ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం అధికారులకు ఆయా పనులను వేగంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

వర్షపు నీరు నిలువకుండా ఉండేందుకు చర్యలు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం వల్ల నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఈసారి అలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా స్టాంవాటర్ డ్రైనేజీలలో ఉన్న పూడికను తొలగిస్తున్నామని కమిషనర్ తెలిపారు. ప్రతి కాల్వను శుభ్రంగా ఉంచి, వరద నీరు నిరవధికంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్ష

ఇక నగర అభివృద్ధికి కీలకంగా కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల పురోగతిపై కూడా కమిషనర్ సమీక్ష జరిపారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా, నిబంధనల ప్రకారం పనులు జరిగేలా పర్యవేక్షణను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. పనులు నిర్దిష్ట గడువులోపు పూర్తి కావలసిన అవసరాన్ని అధికారులకు గుర్తుచేశారు.

### నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతాం

ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని కమిషనర్ అభిషేక్ అగస్త్య స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## అంగనవాడి సేవల పరిరక్షణకు చర్యలు



ఖమ్మం నగరంలోని పిల్లల సంక్షేమం పట్ల శ్రద్ధ వహిస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 41వ డివిజన్ పరిధిలోని అంగనవాడి కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వసతులు, పిల్లల హాజరు, పోషకాహారం పంపిణీ, విద్యా మరియు ఆరోగ్య పరికరాల స్థితిగతులను సమీక్షించారు. కేంద్రంలో పనిచేస్తున్న అంగనవాడి టీచర్‌తో కమిషనర్ చర్చించారు. కేంద్రానికి ఇంకా అవసరమైన వసతుల గురించి తెలుసుకున్నారు. టీచర్ ప్రస్తావించిన సమస్యలు, అవసరాలను పట్టించుకున్న కమిషనర్, “పిల్లలకు ఎలాంటి లోటుపాట్లులేకుండా సేవలందించాలి” అనే ఉద్దేశంతో రెండు రోజుల్లో అవసరమైన వస్తువులు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న వాళ్లని వారి స్వదేశాలకు పంపించాలి

### వినతిపత్రం అందిస్తున్న బిజెపి నాయకులు



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం భారతీయ జనతా పార్టీ నాయకులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేస్తూ టేకులపల్లి మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం వారిని గుర్తించి వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించాల్సిందిగా, గత నెల ఏప్రిల్ లో పహల్గం లో భారతీయులపై జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లింలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్లవలసినదిగా ఆదేశించింది. అటువంటి వారెవరైనా మన మండలంలో నివసించి వునట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందునా, వెంటనే స్పందించి అటువంటి వారిని స్వదేశాలకు పంపించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల బిజెపి అధ్యక్షుడు శంభు నాయక్ ఆధ్వర్యంలో చిక్క వెంకటేశ్వర్లు,మంగ్య నాయక్. ప్రబారి పుణ్యానాయక్, మండల యువ మోర్చా అధ్యక్షుడు వినోద్ కుమార్,వెంకటేశ్వర్లు. జమాల్. అప్పారావు. మండల మహిళా అధ్యక్షురాలు గంగా. తదితరులు పాల్గొన్నారు

## సాంకేతిక శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం - మహా:** మే 18 లోగా మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అనాధలు, నిరాశ్రయులైన ఆడపిల్లలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, బాలల సదనం, మహిళ సంస్థల్లో ఆశ్రయం పొందిన బాలికలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని, పదవ తరగతి పాసైన బాలిక అభ్యర్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుతో పాటు జత చేసి, జిల్లా కలెక్టరేట్ లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో మే 18 లోగా అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి పేర్కొన్నారు.

## మే 8న జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం, మే -6:మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 8న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.ఆర్.ఎఫ్. కంపెనీ లో మెకానిక్ ఆపరేటర్ గా సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో పని చేయుటకు ఆసక్తి, అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు, 8వ, 9వ, 10వ తరగతి నుండి 12 వ తరగతి అర్హత, ఐ.టి.ఐ. అర్హత గల వారు అర్హులనీ, ఎంపికైన వారికి వేతనం 17 వేల 500 రూపాయలు ఉంటుందని అన్నారు. మొత్తం 550 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి తెలిపారు.

## జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

**ఖమ్మం- మహా:** జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్ జూన్ 9 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 5 నుంచి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కూసుమంచిలో విత్తన దుకాణాలను తనిఖీ చేసిన జేడీఏ

**కూసుమంచి, మే 5, మహా:** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, పాలేరు కూసుమంచి గ్రామాలలోని ఎరువులు, పురుగుమందులు విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల విక్రయాలను పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు. వానకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ ను ప్రదర్శించాలని స్టాక్ బోర్డ్ ను ధరల పట్టికను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఓ ఫార్మ్ పీసీలు తప్పనిసరిగా లైసెన్స్ లో పొందుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పాల్గొన్నారు.



## భద్రాద్రి ఏజెన్సీలో నేడు మంత్రి పొంగులేటి పర్యటన

**మహా భద్రాచలం:** భద్రాచలం ఏజెన్సీలో బుధవారం రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించానున్నారు. ముందుగా పినపాక, వాజీడు, వెంకటాపురం మండలాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు చర్ల మండలంలో నూతనంగా నిర్మించిన సుబ్బంపేట గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. 2.45 గంటలకు చర్ల లక్ష్మి కాలనీ లోని నూతన గ్రంధాలయ భవనం ప్రారంభం,3.15 లకు తేగడ లోని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం 3.45 గంటలకు దుమ్ముగూడెం మండలం చేరుకుంటారు. మండలంలోని చిన్న బండిరేవు,సింగవరం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు నూతనంగా నిర్మించిన పలు సి సి రోడ్లు ప్రారంభిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు భద్రాచలం చేరుకొని చర్ల రోడ్ లో పలు సి సి రోడ్లు, డ్రైన్ లు ప్రారంభించిన అనంతరం బాలికల ఆశ్రమ పాఠశాలలో నూతనంగా నిర్మించిన డైనింగ్ హాల్,తాత గుడి సెంటర్ లో గ్రంధాలయ హాల్ ను ప్రారంభించానున్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం




**బోనకల్ - మహా:** బోనకల్ మండలం రావినూతుల గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు శరత్ మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాల సహకారంతో మధిర జనసేన పార్టీ నాయకులు తాళ్లూరి డేవిడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న నానుడిని దృష్టిలో పెట్టుకొని నేత్రదానం చేయండి పలువురికి చూపునందించండి మెగాస్టార్ చిరంజీవి అన్న మాటలను గుర్తుచేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సరిగా చూపు లేని వారికి సరైన చూపును అందించాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. తాళ్లూరి స్వామి కాంపాటి బుజ్జి ఇండ్ల యోహాను ఇండ్ల బుల్లి ఇరుగు రాములు గుర్రం వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దేవేందర్ కండె, టెక్నీషియన్ శ్రీను భాష మరియు జనసేన పార్టీ ముదిగొండ మండల నాయకులు అనుమూల నరేష్ ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్ర విద్యార్థి విభాగ నాయకులు గంధం ఆనంద్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా యువ వికాసం లబ్దిదారుల ఎంపిక

### యూనిట్లలో 1:2 నిష్పత్తిలో జాబితా అందించాలి..కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మే -6, మహా:** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి మండలంలో ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసీ వర్గాల క్రింద రాజీవ్ యువ వికాసం క్రింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని ధృవీకరణ చేశాం, అర్హుల ఎంపికకు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ 90 శాతం పైగా పూర్తయిందని అన్నారు. తుది లబ్దిదారుల జాబితా ప్రతి విభాగంలో తయారు చేయాల్సి ఉంటుందని, బ్యాంకర్ల చేత లింకేజి రుణాలు మంజూరు చేసుకొని, జూన్ 2 నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందని అన్నారు. యువ వికాసం పథకం లబ్దిదారుల జాబితా ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో న్యాయంగా ఉన్న అర్హుల జాబితాను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో వివిధ విభాగాలకు కేటాయించిన యూనిట్ల లక్ష్యం మేరకు 1:2 నిష్పత్తిలో లబ్దిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా ప్రజల జీవితాల్లో మంచి మార్పు సాధ్యమవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. యువ వికాసం దరఖాస్తుదారులలో లబ్దిదారుల ఎంపిక సమయంలో దివ్యాంగులకు, మహిళలకు, అతి పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నాణ్యతతో కూడిన 1:2 నిష్పత్తి జాబితా త్వరితగతిన సమర్పించాలని, ప్రభుత్వం నుంచి బీసీ ఫెడరేషన్ లకు కేటాయింపు జరగకపోతే, మన జిల్లాలో ఉన్న జనాభా లెక్కల ఆధారంగా కేటాయింపు చేసి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల

నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతి, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాలలో 878 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే, 409 ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించామని, 370 లబ్దిదారులకు ప్రభుత్వం మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం విడుదల చేసిం దని అన్నారు. మిగిలిన గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారు లకు పలు సూచనలు జారీ చేశారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ఒక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను గ్రౌండింగ్ చేసే ముందు సంబంధిత లబ్దిదారులకు, మేస్త్రీ లకు మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇంటిని ఎలా నిర్మించుకోవాలో హౌజింగ్ శాఖకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
7-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# దివాళా వ్యాఖ్యలపై దుమారం

- రాష్ట్ర అప్పు పై అసలేంటో చెప్పిన మంత్రి
- ఉన్నది ఉన్నట్టు చెప్పడు తప్పేనా..?
- సంక్షోభం లేదు.. సంక్షేమమే నిరూపణ
- అప్పుల పాలు చేసినోళ్ళే.. అబ్బద్దాలాడుతున్నారు
- బీఆర్ఎస్ దుశ్చర్యలపై పొంగులేటి మాస్ వార్నింగ్

**పాలేరు - మహా:** తెలంగాణ ఆర్థిక స్థితిగతులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. రాష్ట్రం దివాళా తీయడంపై చేసిన సంచలన వ్యాఖ్యలు ప్రతిపక్ష నేతలకు ఆక్షేపణల పంట పండించగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాత్రం వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న దృఢ సంకల్పంతో ప్రత్యుత్తరంగా నిలిచారు. పాలేరు వేదికగా మాట్లాడిన మంత్రి, రేవంత్ రెడ్డి పాలనలో దాగిన నిజాయితీని ప్రస్తావిస్తూ, అప్పుల పర్వతాన్ని అధిగమించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడమే కాదు, వాస్తవాలను అంగీకరించాల్సిన సమయమిదని, ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే తప్పా..? తప్పు చేసినోళ్ళకే తప్పుగా కనిపిస్తుంది అంటూ మంత్రి పొంగులేటి ఖుల్లాఖుల్లాగా వివరించారు. ఈ ప్రకటనల నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రాజకీయ ప్రత్యర్థుల విమర్శలు, ప్రజలలో నిజానికి సంబంధించిన అవగాహన అంశాలపై సమగ్రమైన విశ్లేషణ ఇది. తెలంగాణలో ఆర్థికంగా తీవ్ర సంక్షోభం నెలకొన్నదన్న విషయాన్ని స్పష్టంగా వెలిబుచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నిన్నటినుంచి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. "రాష్ట్రం దివాళా తీయగల స్థితిలో ఉంది" అన్న ఆయన మాటలు అధికార పార్టీలోనూ, ప్రతిపక్ష పార్టీల్లోనూ భిన్నమైన స్పందనలకు దారితీశాయి. బీజేపీ, బీఆర్ఎస్ వంటి ప్రతిపక్షాలు ఈ వ్యాఖ్యలపై దాడికి దిగిన వేళ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మంలో మీడియా సమావేశంలో సీఎం వ్యాఖ్యల వెనుక ఉన్న వాస్తవాలు ప్రజలకు వివరించారు.

## అప్పులు మేం సృష్టించలేదు మేము ఆపలేదు

"తమ ప్రభుత్వంలోకి రాక ముందు రాష్ట్ర అప్పు రూ.3 లక్షల కోట్లు అని భావించాం. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత తాము ఎదుర్కొన్న వాస్తవం మరోలా ఉంది. అప్పు మొత్తము రూ.8 లక్షల కోట్లుగా బయటపడింది." ఇలాంటి ఆర్థిక సంక్షోభ సమయంలోనూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అంతరాయం కలిగించకుండా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

లి రూ.6,500 కోట్ల కట్టుబడుతూ కూడా.... ప్రతి నెలా అప్పుల వడ్డీ చెల్లింపులకు రూ.6,500 కోట్లు వెచ్చిస్తున్నట్టు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అయినప్పటికీ పేదలకు సన్న బియ్యం, ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ఆరోగ్య సేవలు కొనసాగుతున్నాయన్నారు. "ఇది షో పాలిటిక్స్ కాదు, ఇది ప్రజల పట్ల బాధ్యత" అని పరోక్షంగా బీఆర్ఎస్ పాలనపై దుయ్యబట్టారు. అసెంబ్లీలో లెక్కలు చెప్పారు, ప్రతిపక్షం గుండాగిరీ చేసింది

"అప్పుల గురించి అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సమగ్రంగా లెక్కలు వివరించారు. కానీ ఆ సమయంలో బీఆర్ఎస్ నేతలు గుండాగిరీ చేసి వాస్తవాలను తుంచేశారు. అసత్య ప్రచారాలకంటే ప్రజలకు నిజం తెలియాలి" అని మంత్రి అన్నారు.

## విపక్ష నేత అసెంబ్లీలోకి రావడం లేదు

ప్రధాన ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావడం లేదు. బయట ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలతో కాలం గడుపుతున్నారు. "వాస్తవాలను ప్రజలకు చెప్పకపోతే ఇంకెవరికి చెప్పాలి?" అని మంత్రి ప్రశ్నించారు. ప్రజలు ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను బాగా గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో తలెత్తుతున్న ప్రధాన విషయం ఏమిటంటే.. అధికార పార్టీ ప్రజలకు చెబుతున్న వాస్తవాలపై అవగాహన పెంచే ప్రయత్నం చేస్తున్నదా? లేక ప్రతిపక్ష విమర్శల జ్వాల నుండి రక్షణ కోసం రాజకీయ రక్షణ కవచం ధరించిందా? ఇది సమయం చూపించాల్సిన అంశం.

# విద్యార్థులను సన్మానించిన అంజన్న

## మంచిగా చదివి ఉన్నతిగా ఎదగాలని కోరిన అంజన్న







**కూసుమంచి, మే 6, మహా:** పది పాసైన విద్యార్థులు.. భవిష్యత్ చదువుల్లో మంచిగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని, ఉన్న ఊరికి..కన్నవారికి పేరు తీసుకురావాలని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య అకాంక్షించారు. ఇటీవలే ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలకు చెందిన సురభీ సుశ్వాంతి, రేపాకుల సాహితీ, పోతురాజు అస్మిత, ఐతగాని సరస్వతి, డి. శ్రావణి, మాదారపు శ్రీజ, దారావత్ సచిన్, ద్రావిడ్ జితేందర్ మరి కొంత మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెంద్ర అంజయ్య, మరో పూర్వ విద్యార్థి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముందుగా విద్యార్థులందరికీ స్వీట్లు పెట్టి అభినందించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెంద్ర అంజయ్య మాట్లాడుతూ పది పాస్ అయినా విద్యార్థులు ఇంటర్ మీడియట్ లో చేరబోతున్నారని, ఇంటర్ యువత భవిష్యత్ కు పునాది వేసే మొదటి అడుగు లాంటిదని అన్నారు. ఇప్పటి వరకు చదివింది ఒక ఎత్తు అయితే ఇంటర్ మీడియట్ ఒక ఎత్తు అని, మీ భవిష్యత్ ను పరిగణంలోకి తీసుకొని మంచిగా కష్టపడి, ఇష్టంతో చదువుకోవాలని కోరారు. మంచి చదువులతో ఉన్నతిగా ఎదగాలని ఆకాంక్షించారు. మంచి మార్కులతో, ఉన్నత చదువాలని కోరారు. సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఎస్. రాజా, ఎం. నిరజా పాల్గొన్నారు.

# రోళ్లపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం "రోళ్లపాడు" గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నేపథ్యంలో నిజమైన అర్హుల ఎంపిక అయినటువంటి లబ్దిదారుల ప్రతీ ఇంటిని సందర్శించి పథకాన్ని పారదర్శకంగా ఎంపిక పక్రియ చేయాలనీ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తగు సూచనలను చేసారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొదటి విడతలో ఇండ్లు రానివారు నిరాశ చెందవద్దని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇండ్లు మంజూరు ఈ ప్రభుత్వం లో అవుతుందని హామీ ఇచ్చారు. నమూనా ప్రకారం ఇండ్లు నిర్మాణం ప్రారంభించాలని 400 చదరపు అడుగులు తగ్గకుండ 600 చదరపు అడుగులు మించకుండా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరం సురేందర్ ఇంచార్జి ఎంపీడీవో గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్,శివ, ఊకోజు ఉదయ్,సర్దార్, బొడ్డు అశోక్ పంచాయతీ సెక్రటరీ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించడం సరికాదు: టిపిటిఎఫ్



మహా భద్రాచలం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మీడియాలో తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా, తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదని, ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమేనని, ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు అన్నారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ... ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్‌జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండిగ్‌లో ఉంచడం, ముప్పది ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వానికి సేవలు అందించి రిట్కెర్డ్ అయిన పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే, ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయమని అన్నారు.

## ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



ఖమ్మం - మహా: ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన యండీ. హనీఫ్ కుటుంబ సభ్యులకు రూ. 14,98,610/– భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



ఖమ్మం రూరల్ - మహా: రైతులు ఆందోళన చెందవద్దని, పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ గ్రామంలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సెంటర్ లో ధాన్యం శుభ్రపరిచే యంత్రంతో పాటు, మరికొందరు రైతులు ట్రాక్టర్ కు అమర్చిన ఫ్యాన్స్ ద్వారా వడ్లను శు భ్రపర్చిచే విధానం కలెక్టర్ పరిశీలించారు. రైతులు స్వచ్ఛందంగా ఇంత నాణ్యమైన వడ్లలను తీసుకువచ్చారని, తాలు, తరుగు పేరుతో ఏలాంటి కోత విధించకూడదని సెంటర్ నిర్వాకులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ధాన్యం నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామని అన్నారు. గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు.




# భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర భూ సర్వే అవసరం

## తెలంగాణ రైతు సంఘం డిమాండ్...

ఎర్రపాలెం, మే 6:మహా: ఎర్రపాలెం మండలం భీమవరం గ్రామంలో జరిగిన రైతాంగ సదస్సులో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో భూమి సమస్యలపై తీవ్రంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ, భూ యాజమాన్య సమస్యల స్థిర పరిష్కారానికి సమగ్ర భూ సర్వే అత్యంత అవసరమన్నారు. రాంబాబు మాట్లాడుతూ, 1948 ఖాస్ర పహాణీ నుండి 2020 ధరణి వరకు వచ్చిన భూ రికార్డులు రైతుల సమస్యలను పరిష్కరించలేకపోయాయని, ధరణి వల్ల భూముల కొనుగోళ్లపై ఆందోళనలు పెరిగాయని చెప్పారు. కౌలు రైతులకు కూడా భూ యాజమాన్యహక్కులతో పాటు రుణాలు, సబ్సిడీలు అందాలని కోరారు. పాత సాదాబైనామా దరఖాస్తులకు గుర్తింపు ఇవ్వాలి. 2020లో వచ్చిన సాదాబైనామ దరఖాస్తులను పరిశీలించి, భూములు కొనుగోలు చేసిన రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఉచితంగా ఇవ్వాలన్నారు. పట్టాదారు కాలం తో పాటు అనుభవదారు కాలాన్ని భూ భారతి చట్టంలో పునరుద్ధరించాలన్నారు. మద్దాల ప్రభాకరరావు, నల్లమోతు హనుమంతరావు, మందడపు ప్రభాకర్, గోధుమ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

రెవెన్యూ శాఖలో జరుగుతున్న రికార్డు తప్పిదాలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ లో జరిగిన తప్పులపై అధికారులు బాధ్యత వహించాలని, తప్పిదాలకు సంబంధించిన రూల్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

### పోరాటాలకు పిలుపు

రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 19న ఎర్రపాలెం మండల స్థాయి రైతు సదస్సు విజయవంతంగా నిర్వహించాలన్నారు. గ్రామ స్థాయిలో జరిగే సదస్సులలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని చెప్పారు.

## సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా మహిళ ఉద్యోగులతో రెస్క్యూ ట్రైనింగ్ శిక్షణ

భద్రాద్రి కొత్తగూడెం, మే 6 (మహా): సింగరేణి కాలరీస్ త్రీ ఇంక్లైన్ రెస్క్యూ స్టేషన్లో మంగళవారం కొత్తగూడెం రీజియన్ పరిధిలో ఉన్న కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు ఏరియాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా రెస్క్యూ ట్రైనింగ్ కొరకు శిక్షణ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగులు వివిధ స్థాయిలలో పని చేస్తున్నారని, ముఖ్యంగా నూతనంగా జరిగిన రిక్రూట్మెంట్లో అండర్ గ్రౌండ్ మైన్లో కూడా వివిధ స్థాయి/ హోదాలలో విధులు నిర్వహించేందుకు మహిళా ఉద్యోగులు సింగరేణి సంస్థలో చేరారు . బుధవారం ఈ మహిళా ఉద్యోగులతో కొత్తగూడెం రీజియన్ పరిధిలో ఉన్న కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు ఏరియాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా రెస్క్యూ ట్రైనింగ్ కు ఆసక్తిగల వారితో పద్మావతి ఖని, కొత్తగూడెం ఏరియా, కొండాపురం మైన్, మణుగూరులలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో రెస్క్యూ ట్రైనింగ్ టీం కొరకు శిక్షణ పరీక్షలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని రెస్క్యూ శిక్షణకు సిద్ధంగా ఉన్న మహిళా ఉద్యోగులకు శిక్షణ పరీక్షలను నిర్వహించి వారిని రెస్క్యూ ట్రైనింగ్ కు సిద్ధం చేస్తామని, రెస్క్యూ ట్రైనింగ్ ను పొందిన వారితో రెస్క్యూ ఆపరేషన్ అవసరమైన సందర్భాలలో వారితో రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొనడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



# ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లు

- ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలకే న్యాయం జరుగుతుంది
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- వర్షాకాలంలోపు గ్రామాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి.

**కూసుమంచి మే 6, మహా:** కూసుమంచి మండల పరిధిలోని పలు గ్రామాలలో మంగళవారం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం ఎస్సీ కాలనీలో 24 లక్షలతో, మల్లేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 36 లక్షలు, జక్కేపల్లి ఎస్సీ కాలనీలోని 20 లక్షలు అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు,15 కోట్ల అంచనా వ్యయంతో పాలేరు పట్టణ పరిధిలో సూర్యాపేట–అశ్వరావుపేట రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. నేలపట్ల గ్రామంలో పెండింగ్ అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలంలోపు పూర్తి చేస్తామని, ఇండ్లపై నుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించే కార్యక్రమం చేపట్టామని, గ్రామాల మధ్య లింక్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని, సాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రేషన్ ద్వారా నిరు పేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల తహాశీల్దార్లు కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.**

# ఏరియా సింగరేణి జిఎంకు సమ్మె నోటీసు



**భద్రాద్రి కొత్తగూడెం, మే 6 (మహా):** మే 20వ తేదీన సార్వత్రిక సమ్మె చేయబోతున్నట్లు అందులో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొననున్నారని, ఈ సమ్మె సందర్భంగా అన్ని యూనియన్లు చేస్తున్న డిమాండ్ల పరిష్కారం కోసం సింగరేణి యాజమాన్యం సహకరించాలని కోరుతూ మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె నోటీసును సింగరేణి ఏరియా ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డికి సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అందించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మిక హక్కులను కాలరాస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. అనేక సంవత్సరాల నుండి కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం పోరాటాలు వల్ల కార్మిక చట్టాలను రూపొందించుకొని హక్కులు సాధించుకున్నామని వారన్నారు. అట్టి హక్కులను మళ్లీ తిరగరాస్తు 28 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించే వేసే విధంగా నేటి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారన్నారు . ఒకవైపు ధరలు 400 శాతం పెరిగాయని అందుకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మిక వేతనాలు రోజు రోజుకు దిగజారిపోయి బానిస బతుకుల్లాగా తయారయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు శక్తి పడిపోయి బ్రతుకు బండి లాగ లేని స్థితికి దిగజారిన కార్మిక వర్గం ఒక్క తాటిపైకి వచ్చి మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్య రమేష్, పెద్దబోయిన సతీష్, మడిపల్లి కరుణాకర్, గూడెల్లి యాకయ్య, భాషబోయిన రవి, తాండ్ర విజయ్, ఎం చంద్రశేఖర్ , మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 9న మిట్టపల్లికి కేటీఆర్ రాక

## శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించనున్న యువ నేత..

## విలేకర్లతో మాజీ ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ తాత మధు..



**తల్లాడ, మే 6,( మహా):** ఈనెల 9వ తేదీన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లికి రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రానున్నారని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు తెలిపారు. మంగళవారం మిట్టపల్లిలో జరిగిన విలేకరావుసమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. ఆయనతోపాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, జిల్లా పార్టీ ఇంచార్జీలు, మాజీ ఎమ్మెల్యేలు బహిరంగ సభకు హాజరు కానున్నారన్నారు. ఉదయం 10:30 గంటలకు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో ఎంపీపీగా తొలిసారి రాయల బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. పదవి చేపట్టి రాష్ట్రస్థాయిలోనే మంచి పేరు ప్రఖ్యాతలు గడిచారన్నారు. ఆ పదవితో పాటు డీసీఎంఎస్ చైర్మన్ గా పనిచేసి రైతుల సమస్యలు పరిష్కరించారని వెల్లడించారు. పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి రాయల అన్నారు.

## రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. తాత మధు

రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం టిఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ ఒకటన్నర సంవత్సరంలోనే ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. దీనికి నిదర్శనం ఇటీవల నిర్వహించిన కేసీఆర్ సభకు అనుకున్న దానికంటే లక్షల్లో ప్రజలు వచ్చారని తెలిపారు. రాయల విగ్రహ ఆవిష్కరణకు రానున్న కేటీఆర్ కు పాలేరు నియోజకవర్గంలో ఘనస్వాగతం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండపల్లి కోటేశ్వరరావు, నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, రాయల తనయుడు రాయల రఘు పాల్గొన్నారు.

## జాయింట్ సర్వే పూర్తి అర్హులకు పాసుపుస్తకాలు



**అశ్వారావుపేట, మే 6, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించారు. అశ్వారావుపేట గ్రామంలో సర్వే నెంబరు 911, కన్నాయిగూడెం గ్రామంలో సర్వే నెంబరు 152కు సంబంధించి అటవీ, రెవెన్యూ శాఖల జాయింట్ సర్వే పూర్తైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ భూములు, రెవెన్యూ భూములపై ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించామన్నారు. అర్హత కలిగిన రైతులందరికీ భూభారతి చట్టం 2025 ప్రకారం నూతన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయనున్నట్టు వివరించారు. తర్వాత గోగులపూడి గ్రామంలో వెదురు బొమ్మలు తయారుచేసే కళాకారులతో కలెక్టర్ ముఖాముఖీ మాట్లాడారు. వారికి ప్రత్యేక శిక్షణతో పాటు ఆర్థికంగా వెసులుబాటు కల్పించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. వారిని అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. తదనంతరం గుబ్బల మంగమ్మ అలయాన్ని దర్శించిన కలెక్టర్% ఐటీడీఏ సహాయంతో నిర్మించిన దుకాణ సముదాయాలను పరిశీలించారు. ఈ పర్యటనలో తహశీల్దార్ వి. కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, నాయబ్ తహశీల్దార్ సీహెచ్వి. రామకృష్ణ, గిర్దావార్ కృష్ణ, సర్వేయర్ నాగరాజు, సివిల్ సప్లై డీటీ జి. ప్రభాకర్ రావు, ఏపీవో రామచంద్రరావు, కావడిగుండ్ల పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులను వెనక్కి పంపించాలి



**అశ్వారావుపేట, మే 6, మహా:** పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ దేశాల నుంచి అక్రమంగా వలస వచ్చిన వలసదారులు, రోహింగ్యాలను వెనక్కి పంపించాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట మండల బీజేపీ నేతలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచనలతో ఈ వినతిపత్రాన్ని అందజేసినట్టు మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్ తెలిపారు. విదేశీ అక్రమ వలసదారుల వల్ల భద్రతా పరంగా ముప్పు ఏర్పడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో వీరిని గుర్తించి వెంటనే వెనక్కి పంపించాలని డిమాండ్ చేశారు.

# అక్షరాస్యత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు



**ఖమ్మం, మే -6, మహా:** అక్షరాస్యత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్య, వయోజన విద్య లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, నిరక్షరాస్యత తొలగించే దిశగా ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలని కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటీరసి ప్రోగ్రాం ను ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలో 50 వేలకు పైగా ఉన్న నిరక్షరాస్యులకు ఉల్లాస్ కార్యక్రమం అమలుకు లక్ష్యంగా నిర్దేశించిందని అన్నారు. మండలంలో ఉల్లాస్ కార్యక్రమంపై రివ్యూ నిర్వహించి వాలంటీర్లను గుర్తించాలని, ప్రతి వాలంటీర్ 5 నిరక్షరాస్యులకు అక్షరాస్యత నేర్పించేలా కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులకు మరోసారి లక్ష్యాన్ని నిర్దేశించి నిరక్షరాస్యుల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏ పాఠశాలలో ఎంత మంది ఉంటున్నారు, అవసరమైన సంఖ్యలో అందుబాటులో ఉన్నారా, లేదా పరిశీలించాలని, ఎక్కడా కూడా అనవసరంగా డిప్యూటేషన్ ఉండటానికి వీలు లేదని అన్నారు. మన సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కంటే గొప్ప వృత్తి మరొకటి లేదని, ప్రతి ఒక్కరూ ఆ బాధ్యత దృష్టిలో ఉంచుకొని పని చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్ణిత క్యాడర్ కంటే అధికంగా స్టాఫ్ ఉన్నట్లు భవిష్యత్తులో తెలిస్తే సంబంధిత హెడ్ మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పాఠశాలలో అధికంగా ఉన్న డిప్యుటేషన్ లను రద్దు చేసి ఖాళీగా ఉన్న పాఠశాలలకు పంపాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాం బట్ట వచ్చిందని, మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తుందని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన మేర పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ వచ్చినవి అడిగి తెలుసుకున్నారు. జూన్ 2 వరకు ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాలల హెడ్మాస్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 14 మంది మావోయిస్టు సభ్యులు లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం మే 6 (మహా):** 14 మంది సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరాలు వెల్లడించారు. వివిధ క్యాడర్ లో పనిచేస్తున్న 14 మంది సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగిందని వివరించారు. నక్సలిజంలో కాలం చెల్లిన సిద్ధాంతాలు ఉండటం వల్ల వీటిని గమనించిన కొంతమంది సభ్యులు లొంగిపోయేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. లొంగిపోయిన సభ్యులకు ప్రభుత్వం తరపున అనేక సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. లొంగిపోయిన వారికి వెంటనే 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని తర్వాత ఉపాధి కొరకు దశలవారీగా ఆర్థిక సహాయం ప్రభుత్వం తరపున చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ క్యాడర్ లో ఉన్న వారంతా తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోతున్నట్లు వివరించారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 257 మంది వివిధ హోదాల్లో ఉన్న మావోయిస్టు సభ్యులు లొంగిపోయినట్లు తెలిపారు. గత కొంతకాలంగా సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజల్లో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతం తో పాటుగా ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఈ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందు పాతర్లను అమర్చుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యలతో ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ చాలా ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. కొంతమంది అమాయక ఆదివాసీలను పోలీస్ ఇన్ఫార్మర్ల పేరుతో చంపడం, హింసించడం జరుగుతుందన్నారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. లొంగిపోయిన సభ్యులకు పునరావాసం, జీవనోపాధి కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు మంత్రి వరాల జల్లు

**కూసుమంచి, మే6, మహా:** తనని ఆదరించి అత్యధిక భారీ మెజారిటీ తో గెలపించి మంత్రిని చేసిన పాలేరు ప్రజల ఋణం తీర్చుకోవటానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు వారాలు జల్లు కురిపించారు. ప్రజలందరికి అర్థిక చేయూతను అందించేందుకు మంత్రి మరో ముందడుగు వేశారు. పార్టీ నాయకుల కోరిక మేరకు పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరికి అర్థిక సాయం అందజేయనున్నారు. జూన్ 1 నుంచి నియోజకవర్గంలో మృతి చెందే ప్రతి కుటుంబానికి అండగా పొంగులేటి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. జూన్ 1 నుంచి చనిపోయే ప్రతి ఒక్క కుటుంబానికి పార్టీలకు అతీతంగా రూ.10వేల చొప్పున అర్థిక సహాయం అందించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేద ప్రజలు చనిపోతే వారి దహన సంస్కారాలకు కనీసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన పొంగులేటి ఇకపై మృతుల కుటుంబాలకు భరోసా కల్పించాలని భావించారు. అలాగే పాలేరు నియోజకవర్గంలో ఎవరు వివాహం చేసుకున్న ఆ నవదంపతులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ నుంచి నూతన వస్త్రాలను అందిస్తామని మంత్రి ప్రకటించారు. పార్టీలకు అతీతంగా నవదంపతులకు నూతన వస్త్రాలను అందిస్తామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తి మరణించి పుట్టెడు దుఃఖం లో ఉండే కుటుంబానికి పొంగులేటి అండ' గా ఉంటాను అని ముందుకు రావటం నిజం గా పేద ప్రజలు అదృష్టం అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి: మంత్రి

జూన్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ఈ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్వం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామాలలో వర్గ పోరు లేకుండా అందరూ ఐక్యంగా ఉండి స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని, ఎవరు తప్పు చేసినా నాకు తెలుస్తుందని, తెలిసి తప్పు చేస్తే ఏ ఒక్కరిని వదిలేది లేదని స్పష్టం చేశారు. వర్గాలు ఉంటే, సమస్య ఉంటే నాలుగు గోడల మధ్య తెలుసుకోవాలని ఏ నాయకుడు కూడా రోడ్డెక్కి గొడవపడితే సహించేది లేదన్నారు. సమస్య జటిలంగా ఉన్నప్పుడు నా దృష్టికి తీసుకురావాలని మంత్రి పార్టీ శ్రేణులకు సూచించారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల అయ్యిందని, ఈ కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలకు అందిస్తుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువైయ్యే విధంగా పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వ పథకాల గురించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు భరోసా ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను అందుతున్నప్పటికీ ప్రచారంలో వెనకంజలో ఉన్నామని, సోషల్ మీడియా చాలా వీక్ ఉందని, నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేయాలని సూచించారు.





# ఖమ్మంలో గాలివాన బీభత్సం

**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరంలో ఈ మంగళవారం సాయంత్రం వచ్చిన గాలివాన వలన అనేక ప్రాంతాలలో చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఈ ప్రకృతి విపత్తు వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. రహదారులపై చెట్లు పడిపోవడంతో ట్రాఫిక్ వ్యవస్థ అభ్యంతరంగా మారిపోయింది. వాహనాలు నిలిచిపోయాయి, ప్రజలు వాహనాలు మరుగున పడినట్లు గమనించారు. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని అనుభవించారు. అయితే, ఖమ్మం నగరపాలక సంస్థ డి ఆర్ ఎఫ్ సిబ్బంది తక్షణమే స్పందించి, చెట్లను తొలగించి, రహదారులపై దారిమళ్లింపులు లేకుండా, ట్రాఫిక్‌ను సజావుగా నడిపించే చర్యలు చేపట్టారు. ఈ చర్యలతో నగరంలోని ప్రజలు సురక్షితంగా మరియు సౌకర్యంగా ప్రయాణించగలిగారు. మంగళవారం సాయంత్రం, ఖమ్మం నగరంలో గాలివాన మోస్తరు వేగంతో రావడం వలన అనేక ప్రాంతాల్లో చెట్లు విరిగిపోయాయి. వీటితో పాటు భారీ వర్షం కూడా కురవడంతో రహదారులు చలించిపోయాయి. ఈ ఘటనలు ప్రజలకు అనేక ఇబ్బందులను కలిగించాయి. వాహనాలు నిలిచిపోయాయి, రహదారులపై నిలిచిన చెట్లు ప్రజల ప్రయాణానికి అడ్డంకులు సృష్టించాయి. అయితే, ఖమ్మం నగరపాలక సంస్థ డిఆర్ఎఫ్ సిబ్బంది విపత్తు వలన ఎదురైన ఇబ్బందులను తక్షణమే గుర్తించి, చిత్తశుద్ధితో స్పందించారు. వారు చెట్లను తొలగించి, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థ సిబ్బంది గాలివాన వలన ఉన్న అవాంతరాలను సులభంగా పరిష్కరించి, ట్రాఫిక్‌ను సజావుగా నడిపించేందుకు సమర్థవంతమైన మార్గాలను అనుసరించారు. రహదారులపై చెట్లు, కొమ్మలు పడిపోతే అవి వాహనాలకు ప్రమాదకరంగా మారవచ్చు. అయితే, సమయానుకూల చర్యలతో ట్రాఫిక్ మళ్ళీ తిరిగి సజావుగా సాగింది. అయితే, ఖమ్మం నగరంలో, సురక్షిత ప్రయాణం మరియు ప్రజల సౌకర్యం కోసం ఈ చర్యలు కీలక పాత్ర పోషించాయి.

## రామయ్య హుండీ ఆధాయం కోటి 76 లక్షలు

**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం హుండీలను లెక్కించారు. హుండీల ద్వారా రు. 1,76,00,347 నగదు, 115 గ్రాముల బంగారం, 1390 గ్రాముల వెండి లభించినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా హుండీలలో పెద్ద ఎత్తున విదేశీ కరెన్సీ లభ్యం అయుంది.యూ ఎస్ డాలర్స్ 90,అరబ్ దేశాలకు సంబంధించిన 110 దీరామ్స్,ఇంగ్లాండ్ పౌండ్స్ 30, సింగపూర్ డాలర్స్ 2,ఉగాండా హిల్లింగ్స్ 60,000,ఒమాన్ బైంసాస్ 200,ఒమన్ రియాల్ 1,ఖతార్ రియాల్ 1తో పాటు పలు దేశాలకు సంబంధించిన కరెన్సీ హుండీల ద్వారా లభ్యం కావడంతో భద్రాద్రికి ఎన్ ఆర్ ఐ ల రాక పెరిగినట్లు తెలుస్తుంది.

## ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ లే-అవుట్లపై చర్యలు తీసుకోండి

**చుంచుపల్లి - మహా:** చుంచుపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న అక్రమ రియల్ ఎస్టేట్ లే-అవుట్లపై కలెక్టర్ ను కలిసి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులను కాలరాసేలా, ఏజెన్సీ చట్టాలను పక్కనపెట్టి బడాబాబులు స్థలాలను కొనుగోలు చేసి వేలుపెట్టడం బాధాకరమని ఆయన అన్నారు. 95 శాతం ఫ్లాట్లు గిరిజనేతరుల ఆధీనంలోకి వెళ్లిపోతున్నాయని, ఇది భవిష్యత్తులో గిరిజనుల హౌసింగ్ అవసరాలను ముప్పు చేయనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, పాల్వంచ, సుజాతనగర్, జూలూరుపాడు, భద్రాచలం మండలాల్లో ఈ దందా ఎక్కువగా సాగుతోందని తెలిపారు.





# గోదావరి నీటి కోసం తుమ్మల ప్రాణయాత్ర

- పెద్దవాగు ప్రాజెక్టుకు పునర్నిర్మాణ నిధుల పిలుపు
- సీతారామ ఎత్తిపోతల అభివృద్ధికి తుమ్మల కృషి
- ఎన్ఎస్‌పీ కాలువల దెబ్బలకు తక్షణ చర్యలు కోరిన మంత్రి
- వెంగళరాయ సాగర్‌కు మరమ్మత్తుల నిధులు అవసరం
- కృషి కల సాకార దిశగా సీతమ్మసాగర్ ప్రాజెక్టులు
- ఖమ్మం రైతుల కరువుకు చెక్ పెట్టే తుమ్మల వ్యూహం

**ఖమ్మం - మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వర్ష విపత్తుల దెబ్బతీసిన సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ, మరమ్మత్తుల కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నిధుల మంజూరుపై ఆకాంక్ష వ్యక్తం చేశారు. వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు, సీతమ్మసాగర్ బ్యారేజీ వంటి భారీ ప్రాజెక్టులపై కేంద్ర బిందువుగా పనిచేస్తున్న తుమ్మల, తన రాజకీయం సాగునీటి కలలను సాకారం చేయడమేనని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరదల వల్ల దెబ్బతిన్న ఎన్ఎస్పీ కాలువలు, పెద్దవాగు, వెంగళరాయసాగర్ ప్రాజెక్టులకు అత్యవసర నిధుల అవసరం ఉందని, రైతులకు వచ్చే వానాకాలంలో సాగునీరు అందించేందుకు ఇప్పుడే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మౌలికసదుపాయాల పునరుద్ధరణతో పాటు, రాష్ట్ర నీటి సంచాలన వ్యూహంలో గోదావరి జలాలను సమర్థంగా వినియోగించేందుకు తుమ్మల చేస్తున్న నిస్వార్థ ప్రయత్నం రాష్ట్ర సాగునీటి భవిష్యత్తును నిర్ణయించనుంది. వానాకాలం ముంచుకొస్తుండగా ఖమ్మం జిల్లాలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధుల కేటాయింపుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. గత సెప్టెంబర్ నెలలో కురిసిన అకాల వర్షాలు భారీగా వరదలు తెచ్చిపెట్టడంతో ఎన్నో ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, వాటి పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్ఎస్పీ ప్రాజెక్టు కాలువలు అనేకచోట్ల కూలిపోయిన నేపథ్యంలో, రైతులకు సాగునీరు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కాలువల మరమ్మత్తులు వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని మంత్రి తక్షణ చర్యలకు పిలుపునిచ్చారు. అశ్వారావుపేట మండలంలో ఉన్న పెద్దవాగు ప్రాజెక్టు గేటు తుడిచిపోయి బండ్ తెగిపోవడంతో రైతులందరికి సాగు అనిశ్చితమైంది. తాత్కాలిక మరమ్మత్తులకు రూ.3.50 కోట్లు, శాశ్వత పునర్నిర్మాణానికి రూ.90 కోట్లు అవసరమని, ఆ నిధులకోసం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో 2,600 ఎకరాలకు, ఆంధ్రప్రదేశ్‌లో 12,000 ఎకరాలకు సాగునీరు అందుతున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల సమన్వయంతో నిధుల కేటాయింపు జరగాలని కోరారు. గోదావరి జలాలను ఉపయోగించేందుకు రూపొందించిన సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి రివైజ్డ్ ఎస్టిమేట్‌ను ఆమోదించాలని కోరారు. ఆర్థిక శాఖ పరిశీలనలో ఉన్న పరిపాలనా అనుమతులకు తక్షణ నిర్ణయం తీసుకొని పనులు వేగంగా ప్రారంభించాలన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు సాగునీరు అందించాలంటే ఈ ప్రాజెక్టులు పూర్తికావాల్సిన అవసరం ఉందన్నారు.

### సీతమ్మసాగర్ వ్యూహం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గోదావరిపై నిర్మించనున్న సీతమ్మసాగర్ బ్యారేజీ వెనుక జలాలను ఆధారంగా తీసుకొని సాగునీటి అవసరాలు తీర్చేలా ప్రణాళిక రూపొందించారని వెల్లడించారు. ఇప్పటికే టీఏసీ అనుమతులు లభించినట్లు, త్వరితగతిన పనులు ప్రారంభించాలన్నారు.

# ఉన్నది ఉన్నట్లు చెబితే తప్పేంటి..?



**కూసుమంచి, మే 6, మహా:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే తప్పేంటో నాకు అర్థం కావడం లేదని, గత ప్రభుత్వం లాగా అబద్ధాలు చెప్పి పరిపాలన చేసే దౌర్భాగ్య పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, గత పాలకులు పదేళ్లపాటు అబద్ధాలు చెప్పి పరిపాలన చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలపై అప్పుబారాన్ని మోపి తప్పించుకున్నారని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కూసుమంచిలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద వట వృక్షం.. ఆ చెట్టు కింద ఎన్ని కోట్ల మందయిన సేద తీర్చుకోవచ్చు.. కాంగ్రెస్ పార్టీకి ఎత్తు పల్లాలు సహజమని గుర్తు చేశారు. తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని ప్రతి పక్షాలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ప్రాంతీయ పార్టీలు తారాజువల వలే ఎగిరి కిందపడతాయని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు గుండెల మీద చెయ్యి వేసుకుని కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నామని గర్వంగా ఉందని చెప్పుకోవాలని అన్నారు.. పార్టీని బలోపేతం చేసేందుకు జాతీయ, రాష్ట్ర నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. పదవులు కావాల్సిన వారు పార్టీ కూడా పార్మట్ లో బయోడేటా ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం 8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసిందని, ఆ అప్పులు తీర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వరంగల్ సభను ఆపడానికి ఇందిరమ్మ ప్రభుత్వం చూసిందని బీఆర్ఎస్ నాయకులు చెపుతున్నారని, మేము అపాలంటే బస్సులు ఎందుకు ఇస్తాం, ఒక్క బస్సు అయినా వస్తుందా..? అని ప్రశ్నించారు. ఖమ్మం లో రాహుల్ గాంధీ సభను అడ్డుకుంది టీఆర్ఎస్ కదా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది.. మీరు చేసిన అప్పు మీ ఘన కార్యమే,మా ఖాతాలో వేసుకొము.. తెరిచిన పుస్తకం ఇందిరమ్మ ప్రభుత్వమని కొనియాడారు. పేదవారి బాగోగుల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం లో ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేశామని, 25 లక్షల 60 వేల మంది రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. ప్రతి నియోజకవర్గనికి 3,500 ఇళ్ళు ఇస్తున్నామని, పదేళ్ళలో మీరు చేయలేనివి 16 నెలల్లో మేము చేసి చూపించామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం లో భూభారతి చట్టం తీసుకొచ్చి రైతులకు అండగా ఉన్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలను ప్రారంభిస్తున్నామని, పాలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంస్థగత ఎన్నికల్లో పాల్గొనాలని, ఖమ్మం జిల్లా సంస్థాగత ఎన్నికల ఇన్చార్జ్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 30 లోపు సంస్థాగత ఎన్నికల్లో కమిటీ బాధ్యులను ఎంపిక చేయాలని సూచించారు మండలానికి గ్రామానికి ప్రతి పదవి ఐదు పేర్లను ప్రతిపాదన చేయాలని, సామాజిక వర్గాల వారీగా పదవులను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ, సిడిసి కమిటీ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

### సీఎం మాటలను వక్రీకరిస్తున్నారు: మంత్రి పొంగులేటి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనని దాన్ని అన్నట్లు ప్రతిపక్షం ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ఉన్నది ఉన్నట్లుగా ఖుల్లాఖుల్లాగా మాట్లాడితే రాష్ట్రాన్ని చిన్న బుచ్చుకున్నట్లు ఎలా అవుతుందని అన్నారు. మాయమాటలు చెప్పడం ఇందిరమ్మ ప్రభుత్వం కి రాదని, అది కేసీఆర్ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. అప్పు ఉందని చెప్పకపోతే ప్రజలను మోసం చేసినట్లు అవుతుందని, దొరికినంత వడ్డీకి తీసుకొచ్చి రాష్ట్రం మీద గుదిబండ పెట్టింది గత ప్రభుత్వమేనని ఆరోపించారు. ఎనిమిదో వింత కాళేశ్వరం అని మీరు చెప్పారు. ఒక లక్ష ఇరవై వేల కోట్ల పెట్టి కడితే కూలిపోతే చెప్పకుండా ఎలా ఉంటామని ప్రశ్నించారు. అబద్ధాలను నిజాలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు తాపత్రయ పడుతున్నారని విమ్మర్శించారు.

# ఖమ్మం రహదారులకు మహర్దశ

- గడ్కరీని కలసిన తుమ్మల
- జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం చొరవ
- ఖమ్మం జిల్లాకు రహదారి బలోపేతం దిశగా ముందడుగు
- భద్రాచలానికి వేగవంతమైన ప్రయాణ మార్గం
- కేంద్ర సమన్వయంతో రహదారుల విస్తరణకు బాట



**ఖమ్మం - మహా:** తెలంగాణ అభివృద్ధి పథంలో మరొక కీలక అధ్యాయానికి నాంది పలికే ప్రయత్నం మంగళవారం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో చోటు చేసుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వాణిజ్య, పర్యాటక, విద్య, పరిశ్రమలు తదితర రంగాలలో అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలంటే అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టు ఉన్న రహదారి వాణిజ్య మార్గాలు అవసరమవుతాయి. ఈ దృష్టితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలసి, జిల్లా రహదారుల రూపురేఖలను బలోపేతం చేయాలన్న అభ్యర్థన చేశారు. సానుకూలంగా స్పందించిన గడ్కరి, తగిన చర్యలకు హామీ ఇవ్వడం అభివృద్ధికి అక్షరాలా దిక్సూచి. ఖమ్మం జిల్లా ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి సంకేతంగా నిలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న మంత్రివర్గ చర్యలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మరింత ప్రాధాన్యం కల్పించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో అడుగు ముందుకు వేశారు. మంగళవారం ఆయన బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలసి, జిల్లాలోని ప్రధాన జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని తుమ్మల గడ్కరిని కోరారు. ప్రజల ప్రయాణ సౌలభ్యంతో పాటు ఆస్తుల భద్రత దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ విజ్ఞప్తి ముఖ్యమైనది.

వైరా మీదుగా నిర్మించబోయే 100 కిలోమీటర్ల రహదారి జాతీయ ప్రాధాన్యత కలిగినదిగా పేర్కొంటూ తక్షణమే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ మార్గం భద్రాచలానికి వచ్చే భక్తులకు అత్యంత ప్రయోజనకరమని, భద్రాచలం దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిచెందిందని కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల రాబోయే విమానాశ్రయ ప్రయాణికులకు ప్రయాణ వేగం పెరిగే అవకాశముందని, అలాగే విద్యార్థులకు, పరిశోధనకారులకు, భవిష్యత్తు శాస్త్రవేత్తలకు కూడా అనుకూలంగా ఉంటుందని వివరించారు. ప్రపంచంలో రెండవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పడబోయే ప్రదేశంగా కొత్తగూడెం గుర్తింపు పొందడం ఈ ప్రాజెక్టుకు మరింత ప్రాధాన్యతను చేకూర్చుతోంది. సింగరేణి గనుల ప్రాంతమైన కొత్తగూడెం జిల్లాను జగ్గయ్యపేటతో అనుసంధానించడమవల్ల రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్య, పర్యాటక రంగాలలో అమోఘ అభివృద్ధి సంభవిస్తుందని తుమ్మల వివరించారు. మౌలిక సదుపాయాల పెరుగుదల రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించగలదని అన్నారు.

### ఖమ్మం అమరావతి లింక్ రోడ్డు

ఖమ్మం కొరివి నుంచి అమరావతి-నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఏడు కిలోమీటర్ల లింక్ రోడ్ అవసరమని, దీని వల్ల ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్ ఏర్పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ఇది పరిసర నియోజకవర్గాల ప్రజలకు వేగంగా నగరానికి చేరుకునే మార్గం అవుతుందని వివరించారు.

### కేంద్రం స్పందన

ఈ అన్ని అంశాలపై మంత్రి తుమ్మల వినతిని గడ్కరి గంభీరంగా తీసుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనిపై మంత్రి తుమ్మల కేంద్ర మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గంగారం రెవిన్యూలో భూముల కబ్జాకు భారీ స్కెచ్

- 7వందల ఎకరాల కబ్జా కు ప్లాన్.
- రెవిన్యూ రికార్డులను కూడా మార్చిన వైనం
- రెవిన్యూ కార్యాలయంలో కీలక పాత్ర పోషించిన అధికారి
- నైట్ డ్యూటీ లో ఉన్న సెక్యూరిటీని మేనేజ్ చేసి మాన్యువల్
- పహనీలలో చేర్పులు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం గంగారం రెవిన్యూలో వందల ఎకరాల భూ కబ్జాలకు భారీ స్కెచ్ వేసిన స్థానిక నాయకులు పాల్వంచ కేటీపీఎస్ ఉద్యోగులు.గంగారం రెవిన్యూ పరిధిలో దొరల కాలం నుండి వేల ఎకరాల్లో సాగులో ఉంటున్న 303/2/84 సర్వే నంబర్ లో రెవిన్యూ సబ్ డివిజన్ కాక పోవడంతో వేల ఎకరాలకు ఒకే సర్వే నంబర్లో ఉంది.అప్పట్లో ప్రభుత్వం సీలింగ్ యాక్ట్ తీసుకు రావడంతో వేల ఎకరాలు ఉన్న దొరలు తమకు అనుకూలంగా ఉన్న గిరిజనులకు వారి వద్ద పనిచేస్తున్న పాలెర్లకు కొంత భూములను ఇవ్వడం జరిగింది. కాల క్రమేణా దొరలు ప్రభుత్వానికి కొంత భూమిని వదిలేసి పిల్లల భవిష్యత్ దృశ్య విదేశాలకు వెళ్ళిపోయారు.ఇప్పటికీ రెవిన్యూ రికార్డుల్లో పట్టాభూములు వారి పేరు మీదనే కనిపిస్తున్నాయి..ఇదే అదునుగా భావించిన కొంత మంది చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకొని భూ కబ్జాలకు సమాయత్తం అయ్యారు.. గంగారం రెవిన్యూ పరిధిలో భూముల వందల ఎకరాల కబ్జాకు ఒక ముఠా తయారయ్యింది.కేటీపీఎస్ లో ఉన్నత ఉద్యోగం చేస్తున్న ఉద్యోగి మరియు కింది స్థాయి ఉద్యోగి స్థానికంగా ఉన్న కొంత మంది నాయకులతో చేతులు కలిపి సుమారు 5వందల నుండి 7వందల ఎకరాల కబ్జాకు ప్రణాళికలు రచించారు..ఈక్రమంలో స్థానికంగా ఉన్న రెవిన్యూ అధికారులను,సిబ్బందిని డబ్బు ఎర చూపి పాహనీలలో వారి పేర్లు ఇరికించుకునే ప్రయత్నం చేశారు. అది వారికి అనుకూలంగా మారడంతో వాటి ఆధారంగా స్థానికంగా ఎప్పటినుండో వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న కొంతమంది రైతులకు ఈ భూములు మావి అంటూ కలెక్టర్ కోర్టు ద్వారా నోటీసులు పంపించారు. గంగారం రెవిన్యూ పరిధిలో ఎన్నో సంవత్సరాల కాలం నుండి సుమారు 12 ఎకరాల భూమిలో సాగు చేసుకుంటూ అదే భూమిలో ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న వృద్ధ దంపతుల భూమిపై కూడా వీరి కన్ను పడింది.నాన్ జ్యుడిషియల్ తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి కేటీపీఎస్ ఉన్నత ఉద్యోగి గిరిజనుడిని అనే ధీమాతో అబ్బినేని సాంబశివరావు అనే వృద్ధ రైతుకు ఆ భూమి తనదని కలెక్టర్ కోర్టు ద్వారా నోటీసులు పంపించారు.వృద్ధ దంపతుల కు నోటీసులను చూడగానే ఒకింత భయం ఏర్పడి మూర్ఛపోయారు.తేరుకున్న తర్వాత విషయాన్ని వారి మనవళ్ళకు తెలుపడంతో నోటీసు ఆధారంగా వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లను రిజిస్టర్ కార్యాలయకు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించారు..సదరు కేటీపీఎస్ డిఈ గుడివాడ నుండి తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించాడని బహిర్గతం అయ్యింది.

### కేటీపీఎస్ డిఈ స్థానిక ముఠా నాయకులతో కుమ్మక్కైన విషయం

గంగారం రెవిన్యూ పరిధిలోని స్థానికంగా ఉన్న యువకులను కొంత మచ్చిక చేసుకొని వారికి ధావత్ లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.వారికి డబ్బు ఆశ చూపించి అన్ని విధాలుగా సహకరిస్తామని మచ్చిక చేసుకున్నారు.సదరు కేటీపీఎస్ డిఈ నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక గిరిజన యువకులకు,నాయకులకు బారీ స్థాయిలో మేకపోతులు,మద్యం తో ధావత్ లు కూడా ఏర్పాటు చేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

### రెవిన్యూ అధికారులకు బారీ స్థాయిలో ముడుపులు..

టేకులపల్లి మండల రెవిన్యూ కార్యాలయంలో వీరికి సహకరించిన రెవిన్యూ అధికారులకు,సిబ్బందికి లక్షల్లో ముడుపులు అందించినట్లు తెలుస్తోంది. ఉన్నతాధి కారులు గంగారం రెవిన్యూ పరిధిలో జరిగిన భూ వివాదాలపై,కోర్టు నోటీసులపై ,సమగ్ర విచారణ చేపట్టి తప్పుడు పత్రాలు సృష్టించి న వారిపై అందుకు సహకరించిన అధికారుల పై చర్యలు తీసుకోకపోతే ఎంతో మంది అమాయక గిరిజన,గిరిజనేతర రైతులు వీరి ఆగడాలకు బలిఅవుతారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తహశీల్దార్ ని వివరణ కోరగా

గంగారం రెవిన్యూ పరిధిలో జరుగుతున్న భూముల వివాదాలు ఈమధ్యకాలంలోనే తమ దృష్టికి వచ్చాయని ఉన్నతాధికారులకు సమాచారం అందించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిజమైన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.విచారణలో ఎవరైనా తప్పు చేసినట్లు తెలిస్తే ఎవరిని ఉపేక్షించమని తెలిపారు. తప్పుడు ధృవ పత్రాలు సృష్టించిన వారిపై అందుకు సహకరించిన అధికారులు,సిబ్బంది,స్థానిక నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.